నమస్తే తెలంగాణ
Telangana Today

# నిపుణ

నమస్తే తెలంగాణ
హైదరాబాద్, శనివారం 15 ఫిబ్రవరి 2025
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna



# చిన్నారుల భవితపై రుణ సంక్షోభ ప్రభావం

### జాతీయ ఆరోగ్య మిషన్ మరో ఐదేళ్లు పొడిగింపు




- జాతీయ ఆరోగ్య మిషన్‌ను మరో ఐదేళ్లపాటు పొడిగిస్తూ కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది.
- జాతీయ ఆరోగ్య మిషన్‌ను కేంద్రప్రభుత్వం 2013లో ప్రారంభించింది.
- ఇది కేంద్ర ప్రభుత్వం నుంచి ఆర్థిక, సాంకేతిక పరిజ్ఞానం మద్దతుతో రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అమలు చేయబడుతుంది.
- నిధుల భాగస్వామ్యం: కేంద్ర ప్రభుత్వం, రాష్ట్రాల మధ్య 60:40 (సిక్కింతో సహా ఈశాన్య రాష్ట్రాలకు 90:10)

**మిషన్ ప్రధానోద్దేశం**

- శిశు మరణాల రేటు (Infant Mortality Rate), మాతృ మరణాల రేటు (Maternal Mortality Rate)లను తగ్గించడం.
- స్త్రీ, శిశు ఆరోగ్యం, తాగునీరు, పారిశుధ్యం, రోగనిరోధక శక్తి, పోషక విలువల వంటి సేవలను అందరికీ అందజేయడం.
- స్థానికంగా వచ్చే రోగాలతో పాటు అంటు వ్యాధులను నిరోధించడం.
- సమీకృత ప్రాథమిక ఆరోగ్య రక్షణ పొందే వీలు కల్పించడం.
- జనాభా నియంత్రణ, స్థల, లింగ సమతుల్యత.
- ఆరోగ్యదాయకమైన జీవనశైలిని ప్రోత్సహించడం.
- జాతీయ ఆరోగ్య మిషన్‌లో రెండు ఉప-మిషన్లు ఉన్నాయి: జాతీయ గ్రామీణ ఆరోగ్య మిషన్ (NRHM), జాతీయ పట్టణ ఆరోగ్య మిషన్ (NUHM).

**సాధించిన విజయాలు**

- మాతృ మరణాల రేటు (MMR) 1990 నుంచి ఇప్పటివరకు 83%(2018-2020లో ఒక లక్షకు 97 మరణాల రేటు తగ్గింది)కి తగ్గింది.
- ఐదేళ్లలోపు పిల్లల మరణాలు (U5MR)1990 నుంచి ఇప్పటివరకు 75% తగ్గింది (2020లో 1000కి 32) , ప్రపంచవ్యాప్తంగా పోలిస్తే ఇది 60% తగ్గింపు.
- వ్యాధి నిర్మూలన, నియంత్రణ: భారతప్రభుత్వం కాలా అజార్ నిర్మూలన లక్ష్యాలను విజయవంతంగా చేరుకుంది. మీజిల్స్-రుబెల్లా వ్యాక్సినేషన్ క్యాంపెయిన్ మొదలైన వాటిలో 97.98% విజయం సాధించింది.
- జాతీయ ఆరోగ్య మిషన్ వల్ల గత పదేళ్లలో దేశవ్యాప్తంగా కోట్లాది మంది ప్రజలు ప్రయోజనం పొందారు.
- 2021-22 మధ్యకాలంలో దేశవ్యాప్తంగా దాదాపు 12 లక్షల మంది ఆరోగ్య కార్యకర్తలు ఎన్‌హెచ్ఎంలో చేరారు.

**NHM ప్రారంభించిన కార్యక్రమాలు**

- పునరుత్పత్తి, ప్రసూతి, నవజాత, శిశు, కౌమార ఆరోగ్యం (RMNCH+A): మాతృ, శిశువుల ఆరోగ్యసంరక్షణ కోసం జననీ సురక్ష యోజన (JSY), జననీ శిశు సురక్ష కార్యక్రమం (JSSK)
- కమ్యూనికేబుల్ డిసీజెస్ కంట్రోల్: నేషనల్ వెక్టర్-బోర్న్ డిసీజ్ కంట్రోల్ ప్రోగ్రామ్ (NVBDCP), రివైజ్డ్ నేషనల్ ట్యూబర్క్యులోసిస్ కంట్రోల్ ప్రోగ్రామ్ (RNTCP) కింద TB, మలేరియా, లెప్రసీ, HIV/AIDS పై దృష్టి సారిస్తుంది.
- నాన్-కమ్యూనికేబుల్ డిసీజెస్ (NCDలు): క్యాన్సర్, డయాబెటిస్, కార్డియోవాస్క్యులర్ వ్యాధులు, స్ట్రోక్(NPCDCS) నివారణ, నియంత్రణ కోసం జాతీయ కార్యక్రమం ద్వారా మధుమేహం, రక్తపోటు, క్యాన్సర్‌లను స్క్రీనింగ్ చేయడం, నిర్వహించడం.
- అర్బన్ హెల్త్, హెల్త్ సిస్టమ్ బలోపేతం చేసేందుకు సోషల్ హెల్త్ యాక్టివిస్ట్ (ఆశా) ప్రోగ్రామ్

### ప్రమాదంలో పడనున్న 47 కోట్ల చిన్నారుల భవిష్యత్తు




- 2025లో పిల్లల అవకాశాలు: పిల్లల భవిష్యత్తు కోసం స్థితిస్థాపక వ్యవస్థలను నిర్మించడం అనే పేరుతో ఓ నివేదికను ఐక్యరాజ్యసమితి బాలల నిధి (UNICEF) వెలువరించింది.
- పలు సంక్షోభాల కారణంగా ప్రపంచ వ్యాప్తంగా 2025 చివరి నాటికి 47 కోట్ల మంది చిన్నారుల భవిష్యత్తుపై ప్రభావం ఉంటుందని నివేదిక పేర్కొంది.
- 2023 నాటికి ప్రపంచంలో 473 మిలియన్లకు పైగా పిల్లలు సంఘర్షణ ప్రాంతాల్లో జీవిస్తున్నారని రిపోర్ట్ తెలిపింది. ఇది ప్రస్తుత పరిస్థితి ప్రకారం ప్రతి ఆరుగురిలో ఒకరు యుద్ధం, భయంకరమైన పరిస్థితుల నుంచి ప్రభావితమవుతున్నట్లు పేర్కొంది.

**పలు కారణాలు**

- రుణ సంక్షోభం ప్రభావం: ఘర్షణ ప్రాంతాల్లో పిల్లలు అధికంగా ఆకలి, వ్యాధులు, స్థానభ్రంశం, మానసిక దాడుల్ని ఎదుర్కొంటున్నారని యునిసెఫ్ నివేదిక స్పష్టం చేసింది.
- ప్రపంచంలో 400 మిలియన్ల మంది పిల్లలు రుణాల బాధిత దేశాల్లో నివసిస్తున్నారు. ఈ దేశాల్లో శ్రేయస్సు కోసం అత్యవసరమైన అంశాలైన విద్య, ఆరోగ్య సంరక్షణ, సామాజిక సేవలపై బడ్జెట్ కేటాయింపులు తగ్గాయి. ఈ క్రమంలో 15 ఆఫ్రికన్ దేశాల్లో రుణ చెల్లింపులు విద్యకు కేటాయించిన నిధుల్ని మించి ఉన్నాయి.
- ప్రపంచ బ్యాంకు అంచనా ప్రకారం రుణ చెల్లింపులు విద్యపై ఖర్చును 12.8 బిలియన్లు తగ్గించగలవు. దీంతో 1.8 బిలియన్ల మంది పిల్లలు ఆర్థిక నష్టాలకు గురవుతున్నారు.
- **వాతావరణ మార్పు ప్రభావాలు** ప్రపంచ వాతావరణ మార్పుల కారణంగా పిల్లలకు సంబంధించి సేవలు బలహీనపడుతున్నాయి.
- వాతావరణ మార్పుల కారణంగా పిల్లల ఆరోగ్య సంరక్షణ, విద్య, మానసిక శ్రేయస్సుకు మద్దతు ఉండాలి. కానీ ప్రస్తుతం ప్రపంచ వాతావరణం ప్రకారం పిల్లలు ప్రతిస్పందించే చొరవలకు కేవలం 2.4% మాత్రమే కేటాయించబడుతుంది. దీంతో పిల్లలకు అవసరమైన సేవలకు ప్రాధాన్యం లేకుండా పోతుంది.
- డిజిటల్ అసమానత: డిజిటల్ అసమానత ప్రపంచంలో పెరుగుతుంది. ముఖ్యంగా తక్కువ ఆదాయ దేశాల్లో 15-24 ఏళ్ల వయస్సు కలిగిన యువతకి అధిక ఆదాయ దేశాల్లో ఇంటర్నెట్ సదుపాయం ఉంది. కానీ ఆఫ్రికాలో 53% మాత్రమే ఇంటర్నెట్ ఉపయోగిస్తున్నారు. అలాగే బాలికలు, వైకల్యాలున్న పిల్లలు ఈ డిజిటల్ అసమానతను మరింత అనుభవిస్తున్నారు.

**యునిసెఫ్ చేసిన సిఫార్సులు**

- ఈ నివేదిక ప్రపంచానికి, ప్రభుత్వాలకు సూచన లాంటిది. ఎందుకంటే బలమైన సామాజిక వ్యవస్థలను నిర్మించడం, పిల్లల హక్కులను గౌరవిస్తూ, సమగ్ర, జవాబుదారీ విధానాలను తీసుకోవాలని ఆయా ప్రభుత్వాలకు నివేదిక సూచించింది. దీంతో పాటుగా డిజిటల్ సేవల్లో పిల్లల హక్కులను మరింత పటిష్ఠంగా ఇంటిగ్రేట్ చేయాలని కోరింది.

**భారతదేశ పరిస్థితి**

- దేశంలో వాతావరణ మార్పుల ప్రభావం తీవ్రంగా ఉంది. 163 దేశాల్లో భారతదేశం 26వ స్థానంలో ఉంది. అంటే తీవ్ర వేడి, వరదలు, వాయు కాలుష్యం వంటి ప్రమాదాలను పిల్లలు ఎదుర్కొంటున్నారు. 2000 తర్వాత వేడి గాలులకు గురైన పిల్లల సంఖ్య ఎనిమిది రెట్లు పెరిగింది. అలాగే బాల కార్మికుల సమస్య కూడా అనేక ప్రాంతాలలో పెరుగుతుంది.
- దేశంలో 259.6 మిలియన్ల మంది పిల్లలు ఉన్నారు. వీరిలో 10.1 మిలియన్ల మంది చిన్న పరిశ్రమలు, వ్యవసాయం, ఇతర పనుల్లో కార్మికులుగా పనిచేస్తున్నారు.

**యునిసెఫ్ గురించి**

- యునిసెఫ్ 1946లో స్థాపించబడింది.
- ఇది ప్రపంచవ్యాప్తంగా 190 కి పైగా దేశాలలో పనిచేస్తుంది.
- భారతదేశంలో 1949లో ఈ సంస్థ కార్యకలాపాలు ప్రారంభించింది. దేశవ్యాప్తంగా పిల్లల సంక్షేమానికి అనేక కార్యక్రమాలను చేపట్టింది.
- ఆహారం, ఆరోగ్యం, విద్య, భద్రత, పోషకాహారంపై అవగాహన కార్యక్రమాలు చేపడుతూ భారతదేశంలోని లక్షలాది పిల్లలకు సేవలు అందిస్తుంది.

### 2025 క్వాడ్ సదస్సు భారత్‌లో




- 2025 క్వాడ శిఖరాగ్ర సమావేశం భారతదేశంలోనే జరుగుతుందని క్వాడ్ విదేశాంగ మంత్రులు ప్రకటించారు.
- 2024లోనే క్వాడ్ శిఖరాగ్ర సభ భారత్‌లో జరగాల్సి ఉన్నా, అప్పటి అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ దాన్ని అమెరికాలోని విల్మింగ్టన్‌లో నిర్వహించారు.

**క్వాడ్ (క్వాడ్రిలేటరల్ సెక్యూరిటీ డైలాగ్)**

- ఇండో-పసిఫిక్ ప్రాంతంలో చతుర్భుజ కూటమి.
- హిందూ మహా సముద్రంలో 2004 సునామీ విధ్వంసం నేపథ్యంలో మానవతా సాయం, విపత్తు నిర్వహణ కోసం క్వాడ్ ఏర్పడింది. 2007లో నాటి జపాన్ ప్రధాని షింజో అబే క్వాడ్ను లాంఛనంగా ప్రారంభించారు.

**ఇప్పటివరకు జరిగిన సదస్సులు**

- క్వాడ్ తొలి సదస్సు 2021(వీడియో కాన్ఫరెన్స్)
- క్వాడ్ రెండో సదస్సు 2021 (అమెరికా, వాషింగ్టన్ డీ.సీ)
- క్వాడ్ మూడో సదస్సు 2022 (వీడియో కాన్ఫరెన్స్)
- క్వాడ్ నాలగో సదస్సు 2022 (జపాన్, టోక్యో)
- క్వాడ్ ఐదో సదస్సు 2023 (జపాన్, హిరోషిమా)
- క్వాడ్ ఆరో సదస్సు 2024(అమెరికా, విల్మింగ్టన్)
- క్వాడ్ ఏడో సదస్సు 2025 భారతదేశం, న్యూఢిల్లీలో జరగనుంది.
- క్వాడ్ సభ్య దేశాలు: భారత్, అమెరికా, ఆస్ట్రేలియా, జపాన్.
- క్వాడ్ ప్లస్: దక్షిణ కొరియా, న్యూజిలాండ్ వియాత్నాం
- కింద ఇండో పసిఫిక్ ప్రాంతంలో పలు దేశాల మధ్య ఆరోగ్య సంరక్షణ సహకారం పెరిగింది.
- గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ సవాళ్లను పరిష్కరించేందుకు క్వాడ్ సభ్యదేశాలు కలిసి సాగనున్నాయి.

**భారత్‌కి ప్రయోజనం ఉంటుందా?**

- స్వేచ్ఛాయుత ఇండో పసిఫిక్ ప్రాంతం కోసం కృషి చేస్తున్న క్వాడ్ బృందానికి ఇండియా సాయం చేయవచ్చు.
- సెమీకండక్టర్లు, ఇతర సరికొత్త సాంకేతికతలకు సంబంధించి రంగాల్లో పెట్టుబడుల్ని ఆకర్షించేందుకు క్వాడ్ ఇన్వెస్టర్స్ నెట్‌వర్క్(క్యూయూఐఎన్)ను ఉపయోగించుకోవాలని ఇండియా భావిస్తుంది.
- నూతన సాంకేతికతలను సత్వరం అందిపుచ్చుకోవడానికి ఇండియా క్వాడ్‌తో పాటు ఇతర దేశాలతో కలిసి నడుస్తుంది.
- చైనా సరిహద్దుల్లో ఉద్రిక్తతలు ఉండటంతో పాటు.. దాని సైనిక ప్రాబల్యం పెరగకుండా అడ్డుకోవడంలో క్వాడ్ ఉపకరిస్తుంది. సరిహద్దుల్లో చైనా దుందుడుకు చర్యలకు దిగితే భారత్ క్వాడ్ సభ్య దేశాల నుంచి సాయం అందుతుంది.

### ఒకే దేశం-ఒకే సమయం



- దేశవ్యాప్తంగా ఒకే సమయాన్ని ప్రామాణీకరించే చర్యలో భాగంగా అన్ని రంగాల్లో భారత ప్రామాణిక సమయం (ఐఎస్‌టీ) వినియోగాన్ని తప్పనిసరి చేస్తూ కేంద్రం ముసాయిదా నిబంధనలు రూపొందించింది. వీటిపై ఫిబ్రవరి 14లోపు ప్రజలు తమ అభిప్రాయాలను తెలపాలని కేంద్ర వినియోగ వ్యవహారాల శాఖ కోరింది. ఇందుకోసం తూనికలు, కొలతలు (భారత ప్రామాణిక సమయం) నిబంధనలు, 2024 [లీగల్ మెట్రోలజీ (ఇండియన్ స్టాండర్డ్ టైం) రూల్స్-2024]లో చట్టపరమైన విధివిధానాలు ఏర్పాటు చేశారు. ఇవి అమల్లోకి వస్తే.. చట్ట, పాలన, వాణిజ్య, ఆర్థిక రంగాలతో పాటు.. అధికారిక పత్రాల్లోనూ ఇక ఇండియన్ స్టాండర్డ్ టైం(ఐఎస్‌టీ) తప్పనిసరి.
- ఈ చట్టంలోని ముసాయిదా నిబంధనల ప్రకారం, ఐఎస్‌టీ కాకుండా ఇతర టైమ్ జోన్లను (కాలమానాలను) ఉపయోగించడాన్ని నిషేధిస్తున్నట్టు అందులో స్పష్టం చేసింది. అంతరిక్షం, సముద్రయానం, శాస్త్రీయ పరిశోధన రంగాలకు మినహాయింపునిచ్చింది.

**మల్లవరపు బాలలత**
సివిల్స్ ఫ్యాకల్టీ
సీఎస్‌బీ ఐఏఎస్ అకాడమీ, హైదరాబాద్



### విద్య, ఉద్యోగ సమాచారం

**హెచ్‌పీసీఎల్ ఎల్ఎన్‌జీలో..**

హెచ్‌పీసీఎల్ ఎల్ఎన్‌జీ లిమిటెడ్‌లో కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- మొత్తం ఖాళీలు: 35
- పోస్టులు: గ్రూప్ మేనేజర్, మేనేజర్, సీనియర్ ఆఫీసర్, ఫీల్డ్ ఆపరేటర్ తదితరాలు
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: మార్చి 2
- వెబ్‌సైట్: https://www.hplng.in

**హైవేస్‌లో...**

నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియాలో కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- మొత్తం ఖాళీలు: 4
- పోస్టులు: ప్రిన్సిపల్ కన్సల్టెంట్, కన్సల్టెంట్
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: మార్చి 5
- వెబ్‌సైట్: www.nhai.gov.in

**పంజాబ్ & సింధ్ బ్యాంక్‌లో...**

పంజాబ్ & సింధ్ బ్యాంక్‌లో రెగ్యులర్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- మొత్తం ఖాళీలు: 110
- పోస్టులు: లోకల్ బ్యాంక్ ఆఫీసర్
- అర్హతలు, ఎంపిక తదితరాలు వెబ్‌సైట్‌లో చూడవచ్చు
- వెబ్‌సైట్: https://punjabsindbank.co.in

**ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్**

పోటీ పరీక్షల ప్రత్యేకం

- గ్రూప్స్: కరెంట్ అఫైర్స్, కోర్టు పరీక్షల ప్రత్యేకం కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

# దేశంలో రబ్బరు ఉత్పత్తిలో కేరళ వాటా ఎంత?

గ్రూప్స్ ప్రత్యేకం
**జనరల్ సైన్స్**

**భారతదేశం - వ్యవసాయం**



1. వరి సాగుకు కావలసిన ఉష్ణోగ్రత ఎంత?
   1. $24^0 - 32^0$
   2. $32^0 - 35^0$
   3. $20^0 - 24^0$
   4. $30^0 - 32^0$
2. కింది ప్రవచనాల్లో సరైనది గుర్తించండి?
   1. మన పర్యావరణంలో నత్రజని వాయువు గాఢత అత్యధికంగా ఉన్నది
   2. పప్పు ధాన్యాలను అధికముగా ఉత్పత్తి చేసే రాష్ట్రం మధ్యప్రదేశ్
   3. టోట్ ట్యాక్స్ సరస్సు మేఘాలయంలో ఉన్నది
   1. సి, బి సరైనవి, ఎ తప్పు
   2. ఎ సరైనది, ఎ, బి తప్పు
   3. సి తప్పు, ఎ, బి సరైనవి
3. మిసో అమెరికాలోని 'మిల్పా' అనే సాగును ఏమంటారు?
   1. విస్థాపన వ్యవసాయం
   2. పశుచారణం
   3. తోట వ్యవసాయం
   4. జీవనాధార వ్యవసాయం
4. ఆంధ్రాలోని చెరుకు పరిశోధనా కేంద్రం?
   1. కాకినాడ
   2. విజయవాడ
   3. అనకాపల్లి
   4. ఆముదాలవలస
5. ఒక పంట తరువాత మరొక పంట సాగు చేసే వ్యవసాయాన్ని ఏమంటారు?
   1. పంటల మార్పిడి
   2. పంటల అనుక్రమం
   3. కేంద్రీకృత వ్యవసాయం
   4. ఎక్స్‌టెన్షన్ వ్యవసాయం
6. చక్కెర పాత్ర అని ఏ రాష్ట్రాన్ని అంటారు?
   1. ఉత్తరప్రదేశ్
   2. పంజాబ్
   3. ఆంధ్రప్రదేశ్
   4. బీహార్
7. కిందివాటిలో సెంట్రల్ తెలంగాణ వ్యవసాయ శీతోష్ణస్థితి మండలంలో ఉన్న జిల్లా ఏది?
   1. ఖమ్మం 2. కామారెడ్డి
   3. వికారాబాద్
   4. యాదాద్రి భువనగిరి
8. దేశంలో ఆహార ధాన్యాలను పండించడంలో దిగువ క్రమంలో ఎగువ నుంచి పండించే రాష్ట్రాలను గుర్తించండి.
   1. ఉత్తర ప్రదేశ్, పంజాబ్ , మధ్యప్రదేశ్
   2. ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, పశ్చిమబెంగాల్
   3. పంజాబ్, ఉత్తరప్రదేశ్, తెలంగాణ
   4. మధ్యప్రదేశ్, పంజాబ్, పశ్చిమబెంగాల్
9. కింది పంటలను పరిశీలించండి.
   ఎ. పత్తి బి. వేరుశెనగ
   సి. బియ్యం డి. గోధుమలు
   1. ఎ, బి 2. బి, సి
   3. ఎ, బి, సి 4. బి, సి, డి
10. జతపరచండి.
    ఎ. మార్క్స్‌వ్యాధి 1. పశువులు
    బి. బ్లాక్ కార్ట్స్ 2. ఫారం కోడి
    సి. పుట్‌రాట్ 3. గొర్రె
    డి. ఆంత్రాక్స్ 4. అన్ని జంతువులు
    1. ఎ-3, బి-4, సి-2, డి-1
    2. ఎ-2, బి-1, సి-3, డి-4
    3. ఎ-3, బి-2, సి-1, డి-4
    4. ఎ-3, బి-1, సి-4, డి-2
11. కింది వాటిని జతపరచండి.
    1. వరిపంట పండించడంలో అగ్రస్థానంలో ఉన్న రాష్ట్రం ఎ. ఉత్తరప్రదేశ్
    2. గోధుమ పంట పండించడంలో అగ్రస్థానంలో ఉన్న రాష్ట్రం బి. కేరళ
    3. మొక్కజొన్న పంటను అత్యధికంగా పండించే రాష్ట్రం సి. కర్ణాటక
    4. కొబ్బరి ఉత్పాదన అధికంగా ఏ రాష్ట్రంలో జరుగుతుంది డి. పశ్చిమబెంగాల్
    1. ఎ-2, బి-3, సి-1, డి-4
    2. ఎ-4, బి-2, సి-3, డి-1
    3. ఎ-2, బి-4, సి-1, డి-3
    4. ఎ-1, బి-3, సి-4, డి-2
12. దేశంలో రబ్బరు పండించే రాష్ట్రాల్లో కేరళది ప్రథమ స్థానం. భారతదేశపు రబ్బరు ఉత్పత్తిలో దాని వాటా ఎంత?
    1. 56 2. 74
    3. 86 4. 90% కంటే తక్కువ
13. కింది వాటిని జతపరచండి.
    1. ఆక్వాకల్చర్ ఎ. సిల్క్
    2. ఫ్లోరీ కల్చర్ బి. ద్రాక్ష
    3. సెరి కల్చర్ సి. పువ్వు
    4. వీటి కల్చర్ డి. చేపలు
    1. ఎ-4, బి-3, సి-2, డి-1
    2. ఎ-3, బి-4, సి-1, డి-2
    3. ఎ-3, బి-4, సి-2, డి-1
    4. ఎ-4, బి-3, సి-1, డి-2
14. కింది వాటిలో సరికానిది ఏది?
    1. ఆంధ్ర రాష్ట్రం ఎర్ర మిరపను అత్యధికంగా పండిస్తుంది
    2. కర్ణాటక రాష్ట్రంలో అల్లం, మిరియాలు అత్యధికంగా పండిస్తారు
    3. తమిళనాడు రాష్ట్రంలో తేయాకు, ఉత్పత్తి అత్యధికంగా చేస్తారు
    4. కాఫీ ఉత్పతి కర్ణాటక రాష్ట్రంలో అధికంగా చేస్తారు
15. పండ్లు, పండ్ల వ్యవసాయాన్ని అధ్యయనం చేసేదాన్ని ఏమంటారు?
    1. హార్టీకల్చర్ 2. సెరీకల్చర్
    3. ఫ్లక్టోకల్చర్ 4. పోమాలజీ
16. కింది వాటిని జతపరచండి.
    ఎ. ద్రాక్షపండ్లు 1. ఉత్తరప్రదేశ్
    బి. మామిడిపండ్లు 2. జమ్ము కశ్మీర్
    సి. అరటిపండ్లు 3. మహారాష్ట్ర
    డి. ఆపిల్‌పండ్లు 4. తమిళనాడు
    1. ఎ-2, బి-1, సి-4, డి-3
    2. ఎ-0, బి-0, సి-0, డి-0
    3. ఎ-1, బి-3, సి-4, డి-2
    4. ఎ-4, బి-1, సి-2, డి-3
17. కింది వాటిలో సరైనవి గుర్తించండి.
    ప్రతిపాదన (ఎ) : వ్యవసాయ నిపుణుల అంచనా ప్రకారం భారతదేశం ప్రతీ సంవత్సరం 5 బిలియన్ టన్నుల కంటే ఎక్కువ నేలను నేలకోత ద్వారా కోల్పోతుంది.
    కారణం (ఆర్): నేలకోతను అరికట్టడానికి ఆదివాసీలు ''పోడు వ్యవసాయం చేసే విధంగా అవగాహన కల్పించాలి
    ఎ. ఎ, ఆర్ నిజం, ఆర్, ఎకు సరైన వివరణ
    బి. ఎ, ఆర్ నిజం, ఆర్, ఎకు సరైన వివరణ కాదు
    సి. ఎ నిజం, ఆర్ నిజం కాదు
    డి. ఎ నిజం కాదు, ఆర్ నిజం
18. కింది వాటిలో సరికాని జతలను గుర్తించండి?
    ఎ. రొయ్యలు- నీలి విప్లవం
    బి. గుడ్లు- వెండి విప్లవం
    సి. మాంసం -గులాబీ విప్లవం
    1. బి, సి 2. ఎ, డి
    3. ఎ, బి 4. సి, డి
19. జతపరచండి.
    1. కాఫీ ఎ. లెగ్యూమ్
    2. రబ్బర్ బి. వర్జీనియా
    3. వేరుశెనగ సి. అంబికా
    4. పొగాకు డి. లేటెక్స్
    1. ఎ-2, బి-1, సి-4, డి-3
    2. ఎ-4, బి-1, సి-2, డి-3
    3. ఎ-3, బి-1, సి-4, డి-2
    4. ఎ-0, బి-0, సి-0, డి-0
20. పట్టిక 1ను జంతువు పట్టిక 2 లో గరిష్ట ఉత్పాదన రకము యొక్క పేరు జతపరచి కింది పట్టికలోని సరైన జవాబును ఎంపిక చేయండి?
    1. బర్రె ఎ. ఫ్రెషియన్ సాహివాల్
    2. పశువు బి.ముర్రా
    3. కోళ్ల సంపద సి.తెల్ల లెగార్న్
    1. ఎ-2, బి-3, సి-1
    2. ఎ-2, బి-1, సి-3
    3. ఎ-3, బి-1, సి-2
    4. ఎ-1, బి-2, సి-3
21. జతపరచండి.
    1. కోళ్లు ఎ. కొల్లూ
    2. చేపలు బి. అసిల్
    3. పందులు సి. రతి
    4. పశువులు డి. ఘుంగూ
    1. ఎ-4, బి-3, సి-2, డి-1
    2. ఎ-3, బి-4, సి-1, డి-2
    3. ఎ-2, బి-1, సి-4, డి-3
    4. ఎ-1, బి-2, సి-3, డి-4
22. అనార్ద్ర భూమి రైతులకు దేని ద్వారా లభించవచ్చు?
    1. భూములను బీడు చేయడం ద్వారా
    2. అనార్ద్ర భూమి తోటకళను చేపట్టడం ద్వారా
    3. నీటి పారుదల ప్రాజెక్టుల ద్వారా లభించే ప్రయోజనాలు కోసం నిరీక్షించడం ద్వారా
    4. పైన పేర్కొన్నవి ఏవీ కావు
23. అగ్రికల్చర్ మార్కెట్ల గురించి అతినూతన సమాచారం సేకరించి ప్రచురించేది?
    1. సెంట్రల్ స్టాటిస్టికల్ ఆర్గనైజేషన్
    2. ఇండియన్ స్టాటిస్టికల్ ఇన్‌స్టిట్యూట్
    3. డైరెక్టరేట్ ఆఫ్ ఎకనామిక్స్ అండ్ స్టాటిస్టిక్స్
    4. నేషనల్ కౌనిల్స్ ఆఫ్ అప్లైడ్ ఎకనామిక్స్ రీసెర్చ్
24. శ్వేత విప్లవాన్ని వేగంగా సాధించేందుకు దాన్ని అమలుచేయడానికి ఏర్పాటు చేసిన బోర్డు పేరు?
    1. నేషనల్ మిల్క్ డెవలప్‌మెంట్ బోర్డు
    2. నేషనల్ డెయిరీ డెవలప్ మెంట్ బోర్డు
    3. ఆపరేషన్ మిల్క్
    4. గుజరాత్ కో- ఆపరేటివ్ మిల్క్ బోర్డు
25. కింది వాటిలో 'మిశ్రమ సేద్యానికి' ప్రధాన లక్షణం ఏది?
    1. నగదు పంటలు , ఆహార పంటలను సాగు చేయడం
    2. ఒకే పొలంలో రెండో వంతకు మించి పంటలను సాగు చేయడం
    3. పశుపోషణ, పంటలు సాగును కలపడం
    4. వీటిలో ఏదీకాదు
26. దేశంలోని కింది పంటలను పరిశీలించండి.
    1. వేరు శనగ 2. నువ్వులు
    3. చిరుధాన్యాలు
    పైన పేర్కొన్న పంటల్లో ప్రధానంగా వర్షాధార పంటలు ఏవి?
    1. 1, 2 2. 2, 3
    3. 3 4. 1, 2, 3
27. కింది వాటిలో ఖరీఫ్ పంటలు ఏవి?
    1. పత్తి 2. వేరుశనగ
    3. వరి 4. గోధుమ
    1. 1, 4 2. 1, 3
    3. 1, 2, 3 4. 2, 3, 4
28. కింది ఏ అంశాల వల్ల హరిత విప్లవం విజయం సాధిస్తుంది?
    1. రసాయన ఎరువులు, క్రిమిసంహారకాలు
    2. సమృద్ధిగా నీరు
    3. సంకరణమైన విత్తనాలు
    4. పైవన్నీ
29. కింది వాటిలో సరైనది గుర్తించండి.
    1. శుష్క వ్యవసాయ సాగుకు నల్లరేగడి భూములు అనుకూలం
    2. వీటికి తేమను ఎక్కువ కాలం నిలుపుకొనే శక్తి ఉంది
    3. నల్లరేగడి భూములు తోట వ్యవసాయానికి సరైనది
    1. ఎ, సి 2. బి, సి
    3. ఎ, బి 4. ఎ, బి, సి
30. దేశంలో చెరకు ఉత్పత్తిలో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో ఉన్న రాష్ట్రాలు?
    1. ఆంధ్రప్రదేశ్ , మహారాష్ట్ర
    2. ఉత్తర ప్రదేశ్, మహారాష్ట్ర
    3. మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్
    4. మహారాష్ట్ర, ఉత్తర ప్రదేశ్
31. కింది వాటిని జతపరచండి?
    1. రవి ఎ. ధాన్యం
    2. ఖరీఫ్ బి. పుచ్చకాయ
    3. జైద్ సి. సూర్యకాంతి
    4. సహజవనరు డి. గోధుమ
    1. ఎ-3, బి-2, సి-4, డి-1
    2. ఎ-2, బి-4, సి-1, డి-3
    3. ఎ-1, బి-3, సి-2, డి-4
    4. ఎ-4, బి-1, సి-2, డి-3
32. కింది వాటిని జతపరచండి.
    ఎ. ఖరీఫ్ పంట i) పశువులకు మేత
    బి. రబీ పంట II) యూరియా , సూపర్ ఫాస్ఫేట్
    సి. రసాయన ఎరువులు iii) ఆవుపేడ, మొక్కల వ్యర్థాలు
    డి. సేంద్రీయ ఎరువులు iv) బఠాని
    v) వరి
    1. ఎ-5, బి-2, సి-4, డి-3
    2. ఎ-5, బి-4, సి-2, డి-3
    3. ఎ-1, బి-2, సి-4, డి-3
    4. ఎ-5, బి-3, సి-2, డి-1
33. హరిత విప్లవానికి సంబంధించినవి?
    ఎ. అధిక దిగుబడి విత్తనాలు
    బి. నీటి పారుదల సౌకర్యాలు
    సి. పాల ఉత్పత్తి
    డి. పర్యావరణ ప్రభావం
    1. ఎ, బి సరైనవి, సి, డి సరైనవి కావు
    2. ఎ, బి, సి సరైనవి, డి సరైనది కాదు
    3. ఎ, బి, డి సరైనది, సి సరైనది కాదు
    4. ఎ సరైనది, బి, సి, డి సరైనవి కావు

**జవాబులు**

| | | | | |
|---|---|---|---|---|
| 1.1 | 2.4 | 3.1 | 4.3 | 5.1 |
| 6.1 | 7. 3 | 8.1 | 9.3 | 10.2 |
| 11.2 | 12.4 | 13.4 | 14.3 | 15.4 |
| 16.2 | 17.3 | 18.2 | 19.4 | 20.2 |
| 21.3 | 22.2 | 23.3 | 24.2 | 25.3 |
| 26.4 | 27.1 | 28.4 | 29.3 | 30.2 |
| 31.3 | 32.2 | 33.3 | | |

ఆంజనేయులు
ఫ్యాకల్టీ, ఏకేఆర్ స్టడీ సర్కిల్
వికారాబాద్